REGD. No. H 18

విడిప్రతి 0–25 పై.

17–11–67 శుక్రవారం

VIDYA VIHAR
English Medium Convent
VIDAVALUR.

Opening on 22—11—1967
Anglo-Indian Tutors. Good discipline—

Write to:—
THE CORRESPONDENT.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 45

18–11–67 తేదినుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్‌లో

చీకటి రాకాసి
Dracula-Prince of Darkness

భయంకరమైన చిత్రం
(పెద్దలకు మాత్రమే)

# ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలు

## కాంగ్రెస్‌వాదులు ఎందుకు కీచులాడుకుంటారో, ఎందుకు కలుస్తారో అర్థంకానివిషయమే!

## తిరుగుబాటువర్గం పొందిన లాభాలు– అధికారవర్గం ఎదుర్కొన్న చిక్కులు

తతంగం ముగిసింది. నాటకీయులంతా ఎక్కడివారక్కడ సర్దుకున్నారు. అంతా సద్దుమణిగింది. ఈ కాంగ్రెస్ వాదులు అసలెందుకు కీచులాడుకుంటారో, ఎందుకు కలుసుకుంటారో రాజకీయ పిచ్చి లేనివారికసలు అర్థంకాదు.

"రాష్ట్రంలో అసలు అసమ్మతివర్గమంటూ ఎక్కడుంది బ్రదర్?" అన్నారు ముఖ్యమంత్రి హైదరాబాదు నుంచి లండన్‌కు, ఢిల్లీమీదుగా ప్రయాణమైవెళ్ళే ముందు విలేఖర్లతో మాట్లాడుతూ, వాళ్లకి కొత్త రాష్ట్ర కాంగ్రెస్ సంఘంలో మూడవ వంతు స్థానాలివ్వడానికి సమ్మతిస్తూనే.

మూడవవంతు స్థానాలివ్వడానికంగీకరించినప్పటికీ, అందులో ఎవరెవరు వుండాలో తానుగాని, అందుకు సంబంధించిన వారు జిల్లా స్థాయిలోగాని నిర్ణయించాలని ముఖ్యమంత్రి అభిప్రాయం. ఒకసారి తమతో సంభాషణలకుదిగిన తరువాత విచ్ఛిన్నమైపోతున్న తమ వర్గాన్ని కూడ

**మా హైదరాబాదు విలేఖరి**

గట్టుకునే ఈ సదవకాశాన్ని జారవిడువ కూడదనుకున్నారు అసమ్మతి వర్గీయులు. అందుకే ముఖ్యమంత్రి చాలా కుశాగ్రబుద్ధితో వన్నినవలలో చిక్కుకోదలచుకోలేదు. లేకపోతే రాష్ట్రంలో ఒకగ్రూపుగా చలామణి కావడానికి తమకు వీలుండదు. స్థానిక సర్దుబాట్లు జరిగితే, అసమ్మతి వర్గీయుల పేరుతో ముఖ్యమంత్రి సమర్థకులే పి సి సి లో ప్రవేశించే అవకాశముంటుంది. ఇందుకే చర్చలు విఫలం కావలసివచ్చింది.

అసలు చర్చలు ప్రారంభం కావడానికి, విఫలం కావడానికి కారణం "మహానాయకుడే" అంటారు విషయజ్ఞులు. రాష్ట్రకాంగ్రెస్‌లో ప్రశాంతత నెలకొనాలనే ముఖ్యమంత్రి ఆకాంక్ష అందరికీ తెలిసినదే. అందుకే ఆయన మహానాయకుని కలుసుకున్నప్పుడు ఈ విషయమైచర్చవచ్చిందనీ, అప్పుడు మూడవవంతు స్థానాలు అసమ్మతి వర్గానికిస్తే పోతుందికదా అని మహానాయకుడు సూచించారనీ, అందుకు ముఖ్యమంత్రికూడా, తనవర్గంవారిని వొప్పించడం కష్టమని తోచినప్పటికీ సమ్మతించారనీ, లేకపోతే మహానాయకుని మనిషి సంజీవ నారాయణప్పతో కొరివితో తలగోకున్నట్లే కావచ్చునని ముఖ్యమంత్రి యోచించారనీ తెలుస్తున్నది.

చర్చలు విఫలమయాయనగానే సంజీవ నారాయణప్ప కార్యాచరణకు పూనుకున్నాడు. రాజీ లేక గ్రామ గ్రామంలో పోటీ కాంగ్రెస్ సంఘాలు అవతరించేస్థితి, పైగా శిఖండిలా పైన అనుకూలం కాని కాంగ్రెస్ అధ్యక్షుడు –ఇదీ అధికార వర్గాన్ని ఎదుర్కొన్నస్థితి. ఏమైనాసరే తను లండన్ నుంచి తిరిగి వచ్చేవరకైనా ఎన్నికలు వాయిదా వేయడానికి వీలుంటుందేమోనని ముఖ్యమంత్రి ఆశించారు. కాని ఆయన ఢిల్లీ నుంచి నిర్గమించేవరకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఢిల్లీ చేరుకోలేదు. మరునాడుకూడా రాలేదు. ఆ మరునాడు వచ్చారు. ఇంతలో నారాయణప్ప 'ఎన్నికలు' జరిపించారు. కామరాజ్ గారు పరిశీలకుని వేస్తామన్నారు కాని ఎన్నికలను వాయిదా వేస్తామనలేదు. వేసిన పరిశీలకుడు కూడా ప్రధాన మంత్రికి అనుకూలం కాని లలిత్ సేన్ ఎం. పి. గారు. ఆయన కాంగ్రెస్ కార్యవర్గపుటధికారాలతో వస్తున్నారు. ఆయనకూడా ఒకరోజు ఆలస్యంగా వచ్చారు. ఎయిర్‌లైన్స్ వారు కూడా ఆంధ్ర కాంగ్రెస్ నాటకం పరాకాష్ఠదశ సంతరించడంతో తమపాత్ర నిర్వహించారు!

ఇంతలో నాయకుడులేనిఅధికారవర్గంలో చీలికలు బయటపడ్డాయి. ముఖ్యమంత్రి చెప్పిన రాజీ ప్రాతిపదిక (అసమ్మతి వర్గానికి మూడవవంతు స్థానాలు) ఇంకా నిలచేవుందని పి. వి. రాజుగారు ప్రకటిస్తే, ఆయనలాగే అంటారు, ఇంకెక్కడిరాజీ అన్నారు తిమ్మారెడ్డి, సిద్దారెడ్డి. ఇంతలో చెన్నారెడ్డిగారు రంగంలో ప్రవేశించారు. ఆయన, విజయభాస్కరరెడ్డి ఢిల్లీలో కామ

—తరువాయి 7 వ పేజీలో



పరిస్థితి అదుపు తప్పింది– శ్రమ తప్పదు!

మద్రాసులో మీకు
నెల్లూరు నాజూకుతనం.
రేపే–18తేది– ప్రారంభం

శ్రీ ద్వారక
(లాడ్జింగ్ హౌస్)
46/6 కెథడ్రల్ రోడ్డు – మద్రాసు-6
(మద్రాసు మ్యూజిక్ అకాడమీ దగ్గర)
ఫోన్: 81344

భవదీయుడు

మీ నెల్లూరువాడు
కేతిరెడ్డి ఆదిశేషారెడ్డి.

రావు & కిషోర్
శ్రీరంగరాజపురము – స్టోన్‌హౌస్‌పేట,
నెల్లూరు–2.

ఫర్టిలైజరు కార్పరేషన్ - ఇండియా లిమిటెడ్‌వారు, వారిచే తయారు చేయబడి, యీ క్రింద వుదహరింపబడిన ఫర్టిలైజర్సును, నెల్లూరుజిల్లాలో పంపిణీ చేయుటకు మమ్ములను హోల్‌సేలు డీలరుగా నియమించినారు.

1. ట్రాంబే – నైట్రో ఫాస్ఫేటు 20 : 20
2. ట్రాంబే – నైట్రో ఫాస్ఫేటు 16 : 13
3. ట్రాంబే – యూరియా
4. సింద్రి – అమోనియం సల్ఫేటు
5. సింద్రి – అమోనియం సల్ఫేటు నైట్రేటు
6. సింద్రి – యూరియా
7. నంగల్ – కాల్షియం అమోనియం–నైట్రేటు

పై వుదహరింపబడిన యెరువులను విక్రయించుటకు నెల్లూరుజిల్లాలో ప్రాంతాల వారీగా రిటైలు డీలర్లను నియమించ దలచినాము - డీలరుగా నియమింపబడగోరువారు మాఆఫీసుకు 30–11–67 తేదిలోగా దరఖాస్తులను పంపకోరుచున్నాము.

మా వద్ద కృష్ణాబ్రాండ్ సూపర్‌ఫాస్ఫేటు, జ్యోతిబ్రాండు ప్యాడీ మిక్చరు దొరకును.

